ఆ కాళరాత్రి.

ఆకాశం మేఘావృతమై ఉంది... చిక్కని చీకటి...సన్నని జల్లు...ఎక్కడా సరసంచారము లేదు...పుంతబాట ప్రక్క తుప్పలలోని పురుగులు కీచుమంటూ రణధ్వని చేస్తున్నాయి...అప్పుడప్పుడూ మిణుగురు పురుగులు తళుక్కున మెరుస్తూ చీకటి రాక్షసిని మ్రింగడానికి ప్రయత్నించి విఫలమవుతున్నాయి...మసగ్గా కనిపిస్తున్న ఎత్తైన చెట్లు జడలు విరబోసిన బ్రహ్మరాక్షసుల్లా కనిపిస్తున్నాయి ... చెట్లమీద పిట్టలు రెక్కలు ఆడించుకుంటూ ఒక కొమ్మమీద నుండి ఇంకొక కొమ్మమీదకు ఎగురుతున్నాయి.

చకచక నడుస్తున్న రంగరాజా టక్కున ఆగేడు... మొలలో దాచిన చురకత్తిని తడుముకున్నాడు...కళ్లు ఎర్రగా రక్త గోళాల్లా మెరుస్తున్నాయి... నుదుటిమీద చిరుచెమట.

ఛీ! వెధవ నేను ఎవరనుకున్నాడో, నా సంగతి తెలియకే అలా ప్రవర్తించేడు...ఏది ఏమయినా ఈ రోజుతో వాడి నూరేళ్ల ఆయుష్షూ ఆఖరు...ఎంతోమంది సంసార స్త్రీలను పాడుచేసిన వాడిరక్తం ఈరోజున గడ్డకట్టాలి...ఈ రాత్రికి రాత్రే వాడి శరీరం మాయం చెయ్యాలి.

రంగరాజా జేబులోనుండి బీడీ తీసేడు. వెలిగించి గట్టిగా రెండు దమ్ములు లాగేడు. చకచకా నడక ప్రారంభించేడు.

దగ్గరగా సన్నని మంటలు ... పొగ ... ఏదో స్మశానం...కాళ్లకు అడ్డు తగులుతున్న కుండలు...ముళ్ల కంపలు...అడ్డదిడ్డంగా కట్టబడిన గోరీలు...ఏదో కమురు వాసన...ఏవో ఆకారాలు కదులుతున్నాయి... నక్కలు, కప్పిన శవాన్ని బయటకు లాగుతున్నాయి...టపటపమంటూ తలమీదనుండి ఏదో ఎగిరింది...గుండెల్ని పిండే భయం.

జగ్గడు ఆ ఊరికి రావటమే ఏదో శని ప్రవేసించినట్లయింది. వస్తూనే ఊరికి దూరంగా గుడిసెవేసేడు...పదిహేను ఏళ్లు జయిల్లో ఉండి వచ్చేడు...రోజూ ఉదయమూ, సాయంకాలమూ ఊళ్లో షికారు...లోతుగా కళ్లు...కండలు తిరిగిన ఒళ్లు...చింపిరి జుట్టు...గళ్ళలుంగీ.. బనీను... అదీ వాడి అకారం...ఆడవాళ్లు బయటకు రావటానికి భయపడేవారు. ఏదో చేసేడని కాదు, చేస్తాడేమోనని నాకు మొదట్లో అదోలా అనిపించినా తరువాత వాడి ప్రవర్తనలో నాకు అనుమానం కలుగలేదు. కొంతకాలానికి మా ఒక్క వీధిగుండానే నడవటం మొదలు పెట్టేడు. నేను బయటకు వెళ్లేటప్పుడు సుశీలను జాగ్రత్తగా తలుపులు వేసుకోమని చెప్పేవాణ్ణి.

సుశీల నా మేనమామ కూతురు. వయస్సు వచ్చేసరికి తల్లీ, తండ్రీపోయి, ఉన్న ఒక్క తోబుట్టువూ పరారికాగా ఏకాకిగా ఉన్న సుశీలను అమ్మ దగ్గరకు తీసుకుంది. చిన్నప్పటినుండీ మేము పెంచుకున్న మమతలు నిజంకాగా, అదృష్టంకొద్దీ సుశీల నా భార్య అయింది. ప్రేమతో పొంగే రోజులు...ఒకరిని ఒకరు వదలలేని దినాలు... ఎడబాటు...విరహం...తృప్తి... జలజలపారే

కాలం...ఆమె గుండెల్లో మెదలే నారూపం... గలగల్లాడే సంతోషం...ఎన్నో వసంత మధురిమలు.

సుశీల! నా ప్రాణంలో ప్రాణం...

కానీ.. సుశీలా! వాడూ! ...ఛీ...

ఎక్కడో పెద్ద శబ్దమయింది. చీకటి మరింత చిక్కబడింది...ఈదురుగాలి చెట్ల కొసడికి కీచుమంటుంది...నక్కలు శవాన్ని పీక్కుతింటూ వికృతంగా అరుస్తున్నాయి... ఆ అరుపులకు గుడ్లగూబలు గబ్బిలాలు కూడా బయటకు రావటానికి భయపడుతున్నాయి. ఆ కాళరాత్రికి భయపడిన పక్షుల అరుపులు సమరభూమిలోని క్షతగాత్రుల ఆర్తనాదాల్లా ఉన్నాయి.

రంగరాజు మొలలోని కత్తి బయటకు తీసేడు...పదును చూసేడు...వేలు వర్రుమంది...నోటికి ఉప్పగా తగిలింది.

మొదటిసారి జగ్గడు తన ఇంటిముందు నిలబడి ఉండటం చూసేడు. గుమ్మములో సుశీల నిలబడి ఏదో అంటూంది...తనను చూసి జగ్గడు సరాసరి వెనక్కు నడిచేడు. మొదటిసారి సుశీల ముఖంలో భయం చూసేడు. దానిగురించి ఏమీ మాట్లాడలేదు రంగరాజు రెండురోజుల తరువాత సుశీలతో అన్నాడు 'జగ్గడు ఈ పరిసరాల్లోనే తిరుగుతున్నాడు, జాగ్రత్తగా ఉండు. బయటకురాకు' అని.

జగ్గడి దినచర్య మారలేదు

రంగరాజు జగ్గడిమీద కన్నువేసి ఉంచేడు.

ఆ రోజు పొలం నుండి వస్తున్నాడు రంగరాజు...ఊరి పెద్దచెరువు గట్టుమీది జగ్గడు నిలబడి ఉన్నాడు.. చెరువులో సుశీల స్నానం చేస్తోంది. జగ్గడు ఏదో చెబుతున్నాడు... నవ్వుతున్నాడు. నీటిలో సుశీల కూడా పకపకా నవ్వుతుంది నీటిలో నుండి బయటకు లేచింది తడిసిన ఒంటికి అతుక్కున్న బట్టలు.. ముఖం మీద పడుతున్న ముంగురులు... చంకలో బిందె...

జగ్గడు సుశీల బుజం తట్టేడు.

రంగరాజు గుండెలు భగభగ మండుతున్నాయి.

సుశీల నాలో ఏమి తక్కువ చూసింది. రెండు తరాలకు సరిపడే ఆస్తి ప్రాణానికి ప్రాణంగా చూసుకునే నేను. తల్లీ తండ్రీ లేని సుశీలను నా గుండెల్లో పొదివి పెంచుకున్న నాకు ఇదేనా చేయవలసిన ప్రత్యుపకారం? నాలోని అసమర్థత ఏమిటి? నాలోని ఏ లోపము చూసి నాకు దూరమవుతూ ఉంది?...

భగవాన్ ఎందుకీ శిక్ష నాకు?

ఎవరికీ చెప్పుకోలేని బాధ గుండెల్ని ముక్కలు చేస్తోంది. కళ్లల్లో నీళ్లు గిర్రున తిరుగుతున్నాయి.

ఈ రోజు అనుకోకుండా రాత్రి ఇంటికి తిరిగిరావటముచేత తన ఇంటి మెట్లు దిగుతున్న జగ్గడు కనిపించేడు.

కాళ్లు అక్కడే ఆగిపోయాయి...అరగంట తర్వాత చలనం కలిగిన కాళ్లు నెమ్మదిగా ఇంటివైపుకు కదిలాయి.

సుశీల మంచంమీద నిదురపోతుంది... టేబులుమీద బెడ్‌రూం లైటు వెలుగుతుంది...చెదిరిన కురులు... ఒంటిమీద పమిటలేదు...ఆమె శరీరములోని ప్రతీ అవయవమూ ఎత్తిపొడుస్తున్నట్లు బయటకు కన్పిస్తున్నాయి.

జరిగిన సంగతి ఊహించుకున్న రంగరాజు శరీరం కోపంతో ఉడికిపోయింది. రక్తం ఉద్రేకంతో నురగలు క్రక్కింది.. అగ్నిమీద ఆజ్యం పడింది.

ఏదో ఆలోచిస్తూ నడుస్తున్న రంగరాజు గుడ్లగూబల అరుపులకు ఉల్కిపడ్డాడు. చుట్టూ కలియజూసేడు ... వానజల్లు హెచ్చింది...మేఘాలు గర్జిస్తున్నాయి. తడిసిన జుత్తును ఒత్తుకున్నాడు.

దూరంగా జగ్గడి గుడిసెలోని దీపం మినుకుమినుకుమంటుంది.

రంగరాజు నడక వేగం హెచ్చింది.

జగ్గడు నులకమంచంమీద నిద్రపోతున్నాడు. పెదాలమీద చిరునవ్వు. ముఖంలో ఏదో సంతృప్తి.. నేలమీద చింకిచాప. ఒక మూల పాత ట్రంకు...మంచానికి దగ్గరగా హరికేన్‌లాంపు.

రంగరాజు గుండెరాయిలాగ మారిపోయింది మానవత్వం నశించింది...ఒకటే ధ్యేయం, జగ్గడి గుండెల్లోంచి పెల్లుబికే రక్తాన్ని చూడ్డం. కళ్లల్లో ఎరుపుజీర హెచ్చింది... నరాలు ఉబికాయి ... రక్తం నురగలు క్రక్కుతూ పొంగుతుంది.

రంగరాజు జగ్గడి తలదగ్గర నిలబడ్డాడు.

ఎక్కడో పిడుగు పడింది ... వర్షం హెచ్చింది... కుండ పోతగా కురుస్తుంది .. తలుపులు లేని కిటికీలగుండా జల్లు గుడిసె లోపలికి పడుతుంది.

రంగరాజు కుడి పిడికిలి బిగిసింది... చురకత్తి బలంగా గుండెలోకి దిగింది... కసిగా మెలిపెట్టి బయటకు లాగేడు.

కెవ్వున కేక పెట్టేడు జగ్గడు.

'ఛీ! దుర్మార్గుడా, నీ పాపాలు ఈరోజుతో పండేయి. నీలాంటి చీడపురుగులు ఈ లోకంలో ఉండకూడదు. అనుభవించు!'

రంగరాజు కుడిచెయ్యి రెండోసారి పైకి లేచింది.

తెరిసిన జగ్గడి కళ్లు అలాగే చూస్తున్నాయి.

అడ్డుపెట్టిన జగ్గడి చేతిలోని వేళ్లు రెండు ఎగిరిపోయాయి.

'వద్దు బావా వద్దు...నన్ను చంపకు... నన్ను చిత్రవధ చెయ్యకు...నేను ఏ పాపమూ చేసేనని నాకు ఈ శిక్ష విధిస్తున్నావు... నేను ఏ నేరమూ చెయ్యలేదు బావా!...' బొంగురు పోయిన కంఠంతో జగ్గడు అరుస్తున్నాడు.

బయట గాలి ..వర్షపు హోరు...జగ్గడి మాటలు గాలిలో కలిసిపోయాయి.

'ఛీ! వెధవా నేను నీకు బావనా? నీనోటి గుండా ఆ మాట అంటూ దానికి ఉన్న పవిత్ర అర్థాన్ని మలినం చేయకు. సుశీల సౌందర్యంతో తృప్తి చెందిన నీ కల్మష రక్తం గడ్డకట్టగా నేను చూడాలి. నీ ఒక్కొక్క పాపానికి ఒక్కొక్క పోటు!

'నేను బావా! జగన్నాధాన్ని, నన్ను గుర్తు పట్టలేదకా? సుశీల నా చెల్లెలు. చిన్నప్పుడే ఇంటినుండి పరారి అయి దొంగగా పదిహేను సంవత్సరాలు జైలులో ఉన్నాను. దొంగగా నీకు నా ముఖం చూపించలేక చెల్లాయిని రహస్యంగా కలుసుకుంటున్నాను. తల్లీ, తండ్రీ పోయి, ఉన్న ఈ ఒక్క తోబుట్టువు ముఖంకోసం ఇలా అజ్ఞాతంగా కాలం గడుపుతున్నాను. సుశీలతో నేనే చెప్పేను, నా గురించి ఏమీ నీకు తెలియనివ్వద్దని'...గిలగిలా తన్నుకుంటున్న జగ్గడు ఊపిరి బిగబట్టి అరుస్తున్నాడు.

రంగరాజు చేతిలోని కత్తిజారి క్రింద పడ్డది.

జగ్గడి గొంతు బొంగురుపోయింది... మాటలు ముద్దగా వస్తున్నాయి...కళ్లు తేలిపోతున్నాయి...వెక్కిళ్లు వస్తున్నాయి.

జగ్గడు గిలగిలా తన్నుకుంటున్నాడు...

గుండెలోంచి కారుతున్న రక్తం వేలిమీద అట్టు కడుతుంది.

'బావా! నా ఈ దుర్భరజీవితం ఎన్నాళ్ళ గడిపేలో అని అనుక్షణం కుమిలిపోతున్నాను

రక్తం కురిసిన రాత్రి

కానీ నీ చేతుల్లోనే దీనికి అంతం ఉన్న దంటే నేను నిజంగా సంతోషిస్తున్నాను.

మీ ఫ్యూయల్ ఇన్జక్షన్ ఎక్విప్మెంట్ ఉత్తమంగా పనిచేయుటకొరకు అసలైన మైకో పార్ట్సు కొనండి



మోటార్ ఇండస్ట్రీస్ కంపెనీ లిమిటెడ్,
బెంగుళూరు

MICO

LICENCE BOSCH

అమోదింపబడిన రిప్రెజెంటెటివ్స్

దుర్గ డీసెల్ హౌస్, గోపాల్ రెడ్డి రోడ్, విజయవాడ 2 ■ ఎమ్. ఉ. ఆటోమొబైల్స్, ఆటోమొబైల్ డీలర్స్, పటేల్ నగర్, బళ్లారి-2 ■ నేషనల్ ఆటో & హార్డ్‌వేర్ స్టోర్స్, కాశేశ్వర రావు రోడ్, బకింగ్‌హామ్ పేట పి. ఒ. విజయవాడ ■ పయొనీర్ ఆటోమొబైల్స్ ట్రంక్ రోడ్, గుంటూరు-1 ■ ప్రిమియర్ ఏజన్సీస్, 'దుర్గ భవన్' 141, రాష్ట్రపతి రోడ్, సికందరాబాద్ ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, పి. బి. నెం. 42, మెయిన్ రోడ్, కాకినాడ-1 ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, శివాలయం స్ట్రీట్, బందరు రోడ్, విజయవాడ-2 ■ శ్రీ రామదాస్ మోటర్ ట్రాన్స్‌పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్, వాడారు రోడ్, వాల్‌టెయిర్ ఆర్. ఎస్., విశాఖపట్నము-4 ■

ASP-MICO-170 TEL.

కానీ సుశీల నా ప్రాణంలో ప్రాణం.. నా రక్తంలో రక్తం...దానికోసమే ఇన్నేళ్ళూ జైలులో హీనజీవిత మనుభవిస్తూ ఉన్నాను. ...దానికి ఏ కష్టమూ కలగనీకు బావా!.. ఇంతకన్నా నేను నిన్ను కోరేది లేదు బావా!'

గాలికి పైన తాటాకులు రెండు ఎగిరి పోయాయి. ఆ కన్నాలులోంచి కుండపోతగా వర్షం కురుస్తుంది లోపలికి. అట్టుకట్టిన రక్తం కరుగుతుంది.

అంత బాధలోనూ ఏదో జ్ఞాపకానికి వచ్చి ఉలిక్కిపడ్డాడు బగ్గడు.

'బావా! నువ్వు ఇక్కడకు రావటం ఎవరూ చూడలేదుకదా? వెళ్లిపో బావా వెళ్లిపో!...నా కోసం...కాదు కాదు.. నా సుశీలకోసం.. కదలవేం బావా?...మృత్యు ముఖంలో మున్న నా కోర్కెను మన్నించు... నీ కాళ్ళు పట్టుకుంటాను.'

వేళ్ళు తెగిన చేతితో బనీను జేబు లోంచి చిన్నడైరీ, పెన్సిలూ తీసేడు... ఏదో నాలుగు మాటలు బరికి సంతకం పెట్టేడు. క్రిందపడిన కత్తిని కుడిచేతి లోనికి తీసుకున్నాడు.

జగ్గడి పెదాలు ఎండిపోతున్నాయి... నాలికతో తడుపుకుంటున్నాడు... చూపులు ఎక్కడో ఉన్నాయి...అప్పుడప్పుడూ వెక్కిళ్ళు వస్తున్నాయి. బయట పెళపెళ ధ్వనులు... కుండపోతగా వర్షం.. లోకానికే ప్రళయం దాపరించిందా అన్నట్లుంది...లోనికి కురిసిన నీళ్ళు చిన్న వరదలా ప్రవహిస్తూ కరిగిన రక్తాన్ని తనలో కలుపుకుంటున్నాయి.

జగ్గడి ఎక్కిళ్ళు ఆగిపోయాయి... చూపులు నిలిచిపోయాయి.. ఎడమ పిడికిలి బిగుసుకుపోయింది... మొత్రి వేళ్లసందు నుండి డైరీ రక్తపు ముద్దలాగ కన్పిస్తుంది ...నిలిచిపోయిన చూపులు దీనంగా పారిపో బావా! అంటున్నాయి.

ఆ కాళరాత్రి. ఆ రక్తం కురిసిన రాత్రి. రంగరాజు కాళ్ళు పోలీస్ స్టేషనువైపుకు నడుస్తున్నాయి.